www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

గురువారం | 24 | సెప్టెంబర్ | 2026 పేజీలు : 8

# రాజా ఈ లొల్లి ఏంది..!



పట్టువదలని విక్రమార్కుడు మోదుగు చెట్టుపై ఉన్న శవాన్ని భుజంపై వేసుకుని స్మశాన దిశగా నిశ్శబ్దంగా అడుగులు వేస్తున్నాడు. శవంలో బేతాళుడు నెమ్మదిగా విక్రమార్కునితో రాజా తెలుగునాట తెలంగాణలో జరుగుతున్న కొన్ని ఘటనలు నీకు చెబుతాను కథ విని నేను అడిగిన ప్రశ్నలకు సరైన జవాబు చెప్పు లేదంటే తెలుసుగా తల వక్కలవుతుంది. విక్రమార్కుడు ఊ అనటంతో బేతాళుడు చెప్పటం ప్రారంభించాడు. కలిసి ఉంటే తమకు అన్యాయం జరుగుతుందని తమను వేరు చేయాలని పెద్ద పోరాటం నడిపారు. సబ్బండ వర్గాలు మద్ధతు తెలపడంతో కారణాలు ఏమైనా ప్రత్యేక రాష్ట్రం సిద్దించింది. సాధించన వాడే రాజై పదేళ్లు పాలించాడు. తర్వాత ప్రజలు మరొక రికి పాలన బాధ్యతలు అప్పగించారు. ఇది సాధారణమే కావచ్చు. మూడేళ్ల పాలన పూర్తి కావడానికి చేరువలో ప్రస్తుతం ఆస్తుల లొల్లి మొదలైంది. ఒకరి బట్టలు మరొకరు విప్పినట్లు ఒకరి ఆస్తుల చిట్ట మరొకరు విప్పుతున్నారు. ఎవరి ఆస్తుల వివరాలు విన్న వేల కోట్లే. వందల ఎకరాలే. ఈ భూమి అంతా రాజధానికి చుట్టూనే ఉందట. వీటిలో ఖరీదైన ఫామ్ హౌస్‌లట. ఇప్పుడు రాష్ట్రంలో భూ బాగోతం నడుస్తుంది. నీకు వందల ఎకరాలు ఎలా వచ్చాయో చెప్పాలని ఒక రిని ఇంకొకరు అడుగుతున్నారు. నా సంగతి సరే మరీ నీ సంగతి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అప్పుడు ఎకరం కూడా లేదు అన్నవానికి వందల ఎకరాలు ఎలా వచ్చాయని ఇదంతా అక్రమ సంపాదనే అని అధికారం ఆరోపి స్తుంటే అసలు ఆస్తి ఏమి లేక ఏదో చేసుకుని బతికిన వాడికి నీకు ఎట్లా వచ్చిందని ప్రతిపక్షం ప్రశ్నిస్తుంది. వీళ్ల లొల్లి వింటుంటే నాకు ఆస్తులు లేవని ఎవరు అనడం లేదు. నీకు ఎలా వచ్చిందంటే నీకు ఎలా వచ్చిందని అను కుంటున్నారు తప్ప లేదు అన్నవాడు లేడు. ఇక సందట్లో సడేమియా అన్నట్లుగా అసైన్డ్ భూముల వ్యవహారం తెర పైకి వచ్చింది. పేదల భూములు గుంజుకున్నారని ఒకరినొకరు ఆరోపించుకుంటున్నారు. తిట్టుకోవడం, నెట్టుకో వడం తోసుకునే క్రమంలో దళితులను రంగంలోకి గుంజారు. ఆ క్రమంలోనే చావు డప్పులు, పసుపు నీళ్లు ఇలా ఒకదాని వెనక ఒకటి పుట్టుకొచ్చాయి. ఈ విషయం జరంతా పక్కనపెడితే గతంలో విమర్శ కూడా గౌరవంగా ఉండేది. పద్ధతి ప్రకారం ఒకరినొకరు ప్రశ్నించుకునే వారు విమర్శించుకునే వారు. ప్రశ్న, విమర్శ రెండు అభి వృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఉండేవి. నాలుగేళ్ల నాడు అధికారంలో ఉన్న ఆయన నా కొడక ఎగరేసి నరుకుతా అన్న మాట సంచలనం సృష్టించింది. ఇలా మాట్లాడవచ్చా అన్న చర్చ సాగింది. ఓ వర్గం ఈ మాటలను అస్వా దించిన ప్రజలు ఆమోదించ లేదు. అందుకే ఎన్నికల్లో ప్రతికూల ఫలితం వచ్చింది. ఇప్పుడు తొండలు, బల్లులు, తొక్కడం, వెధవలు, సన్యాసులు, వాడు, వీడు అన్న పదాలు ఉపన్యాసాల్లో భాగమయ్యాయి. వినే వారికే కాస్త ఎబ్బెట్టుగా ఉన్నాయి. పొడుగోడు, పొట్టోడు, నల్లోడు, బక్కోడు, ముక్కోడు ఈ పదాలు ఇప్పుడు సాధారణమ య్యాయి. వీటితో పాటు తొక్కుతా, పీకుతారా కూడా వినవస్తున్నాయి. దశాబ్దాల నుంచి ప్రజాసేవాలో ఉన్న వీరికి ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయి. ఓ ఉద్యోగి సక్రమంగానో, అక్రమంగానో లెక్కకు మించిన ఆస్తి ఉంటే అక్ర మాస్తుల చిట్టాలో చేర్చి ఇబ్బందిపెట్టే అధికార యంత్రాంగం , అవినీతి నిరోధక శాఖాధికారులు సేవ పేరుతో రాజకీయాల్లో ఉండి వందల వేల కోట్లు పోగేసుకుంటే అక్రమాస్తుల సంపాదన క్రింద వీరిని అరెస్టు చేయరా అన్న ప్రశ్న వినవస్తుంది. ఒకరికి ఒక రీతి మరొకరికి మరో రీతి ఎందుకన్న చర్చ సాగుతుంది.

రాజా ఇది ఇప్పుడు జరుగుతున్న తంతు. మొత్తం విన్నావు. నిన్ను రెండు ప్రశ్నలు అడుగుతాను. జవాబు చెప్పు అందరూ శాఖాహారులే రొయ్యల ముట ఏమైందన్నట్లు అధికార విపక్షాలలో ఉన్న వారంతా సత్య సారులే అయితే వందల ఎకరాలు వేల కోట్లు ఎలా సంపాదించారు. ఆదర్శంగా ఉండాల్సిన వాళ్లు ఇలా ఎందుకు తిట్టుకుంటున్నారు అని ప్రశ్నించాడు బేతాళుడు. బేతాళ గెలవాలంటే ఖర్చు చేయాలి, గెలిచిన తర్వాత దానికి పదిరేట్లు సంపాదించాలి. కొన్ని తరాలకు సరిపడ పొగేయాలి. అలా పుట్టుకొచ్చిందే ఈ అక్రమాస్తి. సత్యసారులు ఎవరు లేరు కాస్త ఎక్కువ తక్కువ అంతే తేడా. ఇక బూతులు అంటావా ఎవరు ఎక్కువ మాట్లాడితే వారికి ఎక్కువ పబ్లిసిటీ వస్తుంది. ఎక్కువ సార్లు టివిలలో, యూట్యూబ్‌లలో చూపిస్తారు. పత్రికల్లోనూ ప్రధాన వార్త అవుతుంది. ఇదేదో బాగుందనుకుని అలా అలవాటు పడ్డారు. వీళ్లు వాళ్ల కోసం తప్ప ప్రజల కోసం ఏమి చేయరు. ఇది ప్రజ లకు తెలుసు కానీ... నమ్మి మోసపోతుంటారు అని సమాధానం ఇచ్చాడు. విక్రమార్కునికి మౌన భంగం కలగ డంతో శవంతో సహా బేతాళుడు చెట్టుపైకి చేరాడు.

-ప్రజాపక్షం/ఖమ్మం

# రైతుల చిరకాల కల సాకారం



-మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభం
-భారీ జనసందోహం నడుమ
ఘనంగా ప్రారంభించిన మంత్రులు

**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలం మారెళ్ల పాడులో సీతారామ ప్రాజెక్టు అనుబంధంగా నిర్మించిన మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం ఘనం గా జరిగింది. రాష్ట మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఎత్తిపోతల పథ కానికి నీటిని విడుదల చేశారు. కార్యక్రమానికి భారీగా రైతులు, ప్రజలు తరలిరావడంతో మారెళ్లపాడు జనసందో హంగా మారింది. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్న

మిగతా 2లో..

# సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించుకుందాం

- మండపాల వద్ద విద్యుత్
పారిశుధ్యంపై దృష్టి సారించాలి
- ఎంఎల్‌ఏ కూనంనేని



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** సమాజంలో భక్తిభావంతో పాటు సాంస్కృ తిక సంప్రదాయాల పరిరక్షణ అత్యంత ముఖ్యమని, ఇదిమన అందరి బాధ్యతని కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనం నేని సాంబశివరావు అన్నారు.

మిగతా 2లో..

# బై బై గణేశా







-ప్రశాంతంగా నిమజ్జనోత్సవం
-భారీ ఊరేగింపులు.. అన్నదానాలు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పది రోజుల పాటు విశేష సేవలు అందుకున్న గణనాధుడు తన తల్లి గంగమ్మ ఒడికి తరలి వెళ్లారు. ఖమ్మం నగరంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జనోత్సవం అత్యంత ప్రశాంతంగా కన్నుల పండుగగా జరిగింది.

మిగతా 2లో..

## రామాలయం పనులు

# వేగవంతం చేయాలి



- నవమి నాటికి
ప్రధాన పనులు పూర్తి కావాలి
- మంత్రి పొంగులేటి

**ప్రజాపక్షం/భద్రాచలం :** శ్రీరామ నవమి గోదా వరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని రామాలయ పునరుద్దరణ, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధి కారులను ఆదేశించారు. బుధవారం ఆలయానికి వచ్చిన ఆయన గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు.

మిగతా 2లో..

# రైతుల చిరకాల కల సాకారం









**(మొదటిపేజీ తరువాయి)**
కల నెరవేరడం సంతోషంగా ఉందన్నారు. మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభం రైతులకు దసరా, దీపావళి పండుగలతో సమానమని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ పనులకు సంబంధించి పలు మండలాల్లో సర్వే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. సీతమ్మ సాగర్‌కు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ కూడా తుది దశకు చేరుకుందని వివరించారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసాతో పాటు పంటలకు మద్దతు ధర, బోనస్ అందిస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సీతారామ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడంతో పాటు అశ్వాపురం నుంచి పాలేరు వరకు సాగునీరు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ కార్యక్రమంలో ప్రసంగించారు. ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంత రైతులకు సాగునీటి సౌకర్యం మరింత మెరుగుపడనుంది. ఈకార్యక్రమంలో అశ్వాపురం మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఉసా అనిల్, పలువురు నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించుకుందాం

**(మొదటిపేజీ తరువాయి)** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం పట్టణ పరిధి, పరిసర ప్రాంతాల్లో ఉన్న ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని నిర్వాహకులు ప్రజలకు శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం పలుచోట్ల మహా అన్నప్రసాదవితరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణ ద్వారా ప్రజల మధ్య సద్భావన వెల్లివిరుస్తుందని, సంస్కృతిని కాపాడుతూ సేవా దృక్పథంతో సామాజిక కార్యక్రమాలు చేపట్టడంలో యువత ఉత్సవ కమిటీల చొరవ అభినందనీయం అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, మండపాల వద్ద విద్యుత్ తీగలతోజాగ్రత్తగా ఉంటూ పారిశుధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. కార్పొరేషన్ గ్రామపంచాయితీ అధికారులు నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్లు దాసరి శ్రీనివాస్ నాయకులు పల్లపోతు సాయి, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి లగడపాటి రమేష్ సానబోయిన రాజు కే యశ్వంత్ ఆంటోని దాసరి రామారావు పొన్నం అజయ్ భరత్ జేమ్స్ స్టాలిన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# డీజే సౌండ్‌తో ఆరోగ్యానికి ముప్పు..!

**-వేడుకల్లో హద్దులు దాటుతున్న శబ్దం**

**-వినికిడి లోపంతోపాటు ఒత్తిడి, రక్తపోటు వచ్చే అవకాశం**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** పండుగైనా.. పెళ్లైనా.. ఊరేగింపైనా.. వేడుక ఏదైనా డీజే సౌండ్ తప్పనిసరిగా మారుతోంది. ఆనందం, ఉత్సాహం పేరుతో శబ్ద తీవ్రతను హద్దులు దాటిస్తున్నారు. చెవులు మోగే స్థాయిలో భారీ శబ్దాలతో డీజేలు ఏర్పాటు చేస్తుండటంతో చుట్టుపక్కల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కొద్దిసేపు వినోదంగా అనిపించే ఈ శబ్దం ఎక్కువసేపు కొనసాగితే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### శబ్దంతో గుండె ఆరోగ్యానికి ముప్పు

డీజే శబ్దం తీవ్రత పెరిగే కొద్దీ ఆరోగ్యంపై ప్రభావం కూడా పెరిగే అవకాశం ఉంది. అధిక శబ్దానికి గంటల తరబడి గురికావడం వల్ల చెవుల్లో మోగుడు, వినికిడి సామర్థం తగ్గడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. నిరంతర శబ్దం ఒత్తిడిని పెంచడంతోపాటు నిద్రకు భంగం కలిగించే అవకాశం ఉంది. భారీ శబ్దం గుండె, రక్తనాళ వ్యవస్థపైనా ప్రభావం చూపుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అధిక శబ్దం వల్ల రక్తపోటు పెరగడం, గుండె వేగంలో మార్పులు వంటి సమస్యలు రావచ్చు.

### వృద్ధులు.. గర్భిణులు.. చిన్నారులు

అధిక శబ్దం ప్రభావం అన్ని వర్గాల ప్రజలపై పడే అవకాశం ఉన్నప్పటికీ వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు మరింత ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంది. రాత్రి వేళల్లో భారీ శబ్దాలతో డీజేలు నిర్వహించడం వల్ల నిద్రకు అంతరాయం కలగడంతో పాటు చుట్టుపక్కల నివసించే ప్రజలకు అసౌకర్యం ఏర్పడుతుంది.

### శబ్దం తగ్గిద్దాం.. జాగ్రత్తలు పాటిద్దాం

అధిక శబ్దం నుంచి చెవులను రక్షించుకోవడానికి ఇయర్ ప్లగ్స్, ఇయర్ మఫ్స్ వంటి రక్షణ పరికరాలను ఉపయోగించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అయితే రక్షణ పరికరాల కంటే ముందుగా శబ్ద తీవ్రతను నియంత్రించడం, డీజేకు దూరంగా ఉండటం, ఎక్కువసేపు భారీ శబ్దానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని చెబుతున్నారు. చెవుల్లో మోగుడు లేదా వినికిడి తగ్గినట్లు అనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.

### డీజే శబ్ద రక్తపోటు కలిగిన వారు జాగ్రత్తగా ఉండాలి.

### డాక్టర్. కె. రాజేష్ డిప్యూటీ సివిల్ సర్జన్



డీజే శబ్దం అధికంగా ఉండటం వల్ల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా గుండెల తరహా పెద్ద శబ్దానికి గురికావడం వల్ల ఒత్తిడి, చిరాకు, తలనొప్పి, నిద్రలేమి, అలసట వంటి సమస్యలు తలెత్తవచ్చు. గుండె సంబంధిత సమస్యలు, రక్తపోటు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. డీజే స్పీకర్‌కు దగ్గరగా ఎక్కువసేపు నిలబడకుండా శబ్ద తీవ్రతను పరిమితంగా ఉంచడం ఆరోగ్యానికి మంచిది.

### అధిక శబ్దంతో డీజేలు నిర్వహిస్తే చర్యలు :

### ఎస్సై పి.శ్రీనివాస్ రెడ్డి



డీజేలు, లౌడ్‌స్పీకర్లను అధిక శబ్దంతో వినియోగించి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అధిక శబ్దంతో డీజేలు నిర్వహించడం వల్ల వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దంతో డీజేలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వేడుకలు, ఇతర కార్యక్రమాల్లో శబ్ద కాలుష్యాన్ని నియంత్రిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.

# బై బై గణేశా









**(మొదటిపేజీ తరువాయి)**
ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనోత్సవానికి సంబంధించి పోలీసులు చేసిన ఏర్పాట్లు సత్ ఫలితాన్ని ఇచ్చాయి. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భక్తులు నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తదితరులు నిమజ్జనోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. క్రేన్ల సహాయంతో ధంసలాపురం చెరువులో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. పది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథునికి చివరి రోజున భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పలు మండపాల వద్ద భారీ అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. గణేష్ మండపాల వద్ద ఏర్పాటు చేసిన లడ్డుల పాటకు విపరీతమైన పోటీ ఏర్పడింది. పాటలో లడ్డును భక్తులు దక్కించుకునేందుకు పోటీ పడడంతో చిన్న చిన్న మండపాల వద్ద ఏర్పాటు చేసిన లడ్డులు సైతం వేల రూపాయల ధర పలికాయి. డప్పు సంబురాలు ,బాణాసంచాలతో వినాయకున్ని ఘనంగా సాగనంపారు. ఈ సందర్బంగా సిపి సునీల్ దత్ మాట్లాడుతూ భక్తులు సమన్వయంతో వ్యవహరించి నిమజ్జన వేడుకలను విజయవంతంగా పూర్తి చేశారన్నారు. వినాయక ఉత్సవాలు సోదర భావాన్ని సామాజిక సమైక్యతకు దోహదం చేస్తాయన్నారు. ఈ నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు వినోద్ లాహోటి, బాధ్యులు జి. విద్యా సాగర్, కె. జైపాల్‌రెడ్డి, కన్నం ప్రసన్నకృష్ణ పాల్గొన్నారు.

# రామాలయం పనులు వేగవంతం చేయాలి

**(మొదటిపేజీ తరువాయి)**
అనంతరం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎంపి బలరామ్ నాయక్, ఎంఎల్‌ఏలు డా.తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, కలెక్టర్ అంకిత్, ఎస్‌పి రోహిత్ రాజ్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో లిఫ్టులు స్లాబులు రాతి పనులు, రహదార్లు నిర్మాణ సామాగ్రి సిబ్బంది నిధులపై పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రతీ మూడు రోజులకు ఒక లిఫ్ట్ పని పూర్తయ్యేలా వేగం పెంచాలని సూచించారు. రాతి పనుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ముందస్తు ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. ఆలయ నిర్మాణంలో నాణ్యత శాస్త్రపరమైన విషయాల్లో రాజీపడేది లేదన్నారు. ఆలయాభివృద్ధి కోసం ప్రభుత్వం సుమారు రూ.275 కోట్లను మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. నవమికి ముందే ప్రధాన పనులు పూర్తయ్యేలా రివర్స్ ప్లానింగ్ సిద్ధం చేయాలన్నారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని మాఢ వీధులు చుట్టుప్రకారాలు ఆలయపరిసర ప్రాంతాల్లో పనులు సకాలంలో పూర్తయ్యేలా అధికారులు శ్రద్ధవహించాలన్నారు. ఆలయ పరిసర రహదార్ల అభివృద్ధికి సుమారు రూ.25 కోట్ల ప్రతిపాదనను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదే విధంగా అంబాసత్రం ప్రాంతంలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఆయన ప్రారంభించి కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో సబ్ కలెక్టర్ మినాల్ శ్రేష్ట, దేవస్థానం ఇఓ దామోదర్ రావు, అధికారులు, ఆర్కిటెక్ట్‌లు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రణాళికపై డిప్యూటీ కమిషనర్ పరిశీలన

**ప్రజాపక్షం/ముదిగొండ:** మండల పరిధిలోని వివికేపురం గ్రామ పంచాయతీ వైబ్రెంట్ గ్రామ సభ (వీబీజీఆర్ఎంజీ) ఆధ్వర్యంలో ప్రణాళికా రూపకల్పన ప్రక్రియను పంచాయతీరాజ్. గ్రామీణాభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనర్ విద్యావతి ముఖ్య అతిథిగా హాజరై అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, రాబోయే ఆర్థిక సంవత్సరానికి రూపొందించాల్సిన ప్రణాళికలు, ఉపాధి హామీ పథకం అమలు తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ అవసరాలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గ్రామ సభలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని గ్రామస్తుల అభిప్రాయాలు, అవసరాలను పరిగణనలోకి తీసుకుని ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. గ్రామసభ తీర్మానాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామ సమగ్ర ప్రగతికి అధికారులు, ప్రజల సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్, డిప్యూటీ సీఈఓ, ఎంపీడీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, అదనపు కార్యక్రమ అధికారి, ఇంజినీరింగ్ కన్సల్టెంట్, సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా డెయిరీ గేదెల ఎంపికలో పారదర్శకత పాటించాలి




## - బీఆర్ఎస్, సీపీఎం ప్రతినిధుల డిమాండ్

**ప్రజాపక్షం/ముదిగొండ:** రెండో విడత ఇందిరా డెయిరీ పథకం కింద గేదెల మంజూరులో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని బీఆర్ఎస్, సీపీఎం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ముదిగొండ వెలుగు కార్యాలయంలో ఏపీఎంకు వినతిపత్రం అందజేశారు. ఏపీఎం తరపున మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు పెద్దోజు పద్మ, కమలాపురం క్లస్టర్ సీసీ అనురాధ వినతిపత్రాన్ని స్వీకరించారు. కమలాపురం, సువర్ణపురం గ్రామాల్లో గేదెల మంజూరు ప్రక్రియపై తమకు అనుమానాలు ఉన్నాయని ఆయా గ్రామాల పార్టీ ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. లబ్ధిదారుల ఎంపికలో రాజకీయపరమైన వివక్ష చూపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని, ఒక పార్టీకి చెందిన వారికి ఎక్కువగా, మరో పార్టీకి చెందిన వారికి తక్కువగా కేటాయింపులు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యానికి తావు లేకుండా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంపిక చేపట్టాలని కోరారు. ఎంపీడీఓ, ఏపీఎంలు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పథకం అమలులో పక్షపాతం జరిగితే మండల స్థాయిలో సంబంధిత కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బంకా మల్లయ్య, కమలాపురం ఉప సర్పంచి మరికంటి లాలయ్య, సీనియర్ నాయకులు దేవరపల్లి వెంకట నారాయణరెడ్డి, సీపీఎం నాయకులు కుక్కల రామచంద్రం, బొజ్జ వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు మరికంటి శ్రీనివాసరావు, షేక్ లాల్‌సాహెబ్, అమరబోయిన వీరబాబు, కొమ్మూరి రమేష్, కుమార్తపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం

## కూలిన విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు





**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాతావరణం పూర్తిగా చల్లబడింది. బుధవారం అర్ధరాత్రి నుండి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఎడతెరిపి లేకుండా మండల వ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలోని గుబ్బల మంగమ్మ గుడి అటవీ ప్రాంతంలో వర్షాకాల కారణంగా వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. గత రెండేళ్ల క్రితం గండిపేట పెద్దవాగు ప్రాజెక్టుకు పడిన గండికి పెద్ద ఎత్తున నీరు వృధాగా పోయిన విషయం విధితమే. ఈ తరుణంలో భారీ వర్షాల కారణంగా మండలంలోని మధ్యతరహా ప్రాజెక్టులకు చెరువులు, కుంటలకు వరద నీరు చేరుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల దృశ్య ఇప్పటి వరకు ఎంత పెద్ద మొత్తంలో వర్షాలు నమోదు కాలేదు. ఇప్పుడు కురుస్తున్న వర్షాలతో రైతులకు ముఖ్యంగా ఫామ్ ఆయిల్, పత్తి, మినుము లాంటి పంటలతో పాటు వరి పంటలకు సైతం కొంత ఉపశమనం కలిగించినట్లు అయింది. భారీ వర్షాలు పడతాయని వాతావరణశాఖ హెచ్చరికలతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు నేడు సెలవును ప్రకటించారు. 18గంటలకు పైగా ఓ మోస్తారు స్థాయిలో నిత్యం వర్షం పడుతుండటంతో ప్రజలు సైతం ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత 15రోజుల నుండి విపరీతమైన ఎండలతో వేడి గాలులతో ఇబ్బంది పడ్డ ప్రజలకు ఈ భారీ వర్షాల కారణంగా వాతావరణం పూర్తిగా చల్లబడటంతో పాటు అన్ని విధాలుగా మేలు కలుగుతుందని భావిస్తునారు. వర్షాల కారణంగా అక్కడక్కడ చెట్లు, విద్యుత్ స్తంభాలు పడిపోయి విద్యుత్ సౌకర్యానికి అంతరాయమేర్పడింది. ఈ రాత్రి కి భారీ వర్షాలు ఎక్కువైతే చెరువులు, కుంటలు పొంగిపొర్లే అవకాశం ఉన్నట్లు కన్పిస్తున్నాయి. భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# డీజేలు లేకుండా గణేష్ నిమజ్జనాలు

## ఎస్ఐ నరేష్‌కు మండల ప్రజల అభినందనలు





**ప్రజాపక్షం/చింతకాని :** చింతకాని మండల వ్యాప్తంగా గణేష్ నవ రాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలందుకున్న గణనాథులు బుధవారం గంగమ్మ ఒడికి చేరారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో నిర్వహించిన గణేష్ నిమజ్జన శోభయాత్ర ఈ ఏడాది డీజేల శబ్దకాలుష్యం లేకుండా కోలాటాలు, డప్పునృత్యాల మధ్య ప్రశాంతంగా జరిగింది. ఎస్ ఐ నరేష్ ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమంలో డీజే సౌండ్ సిస్టం నియంత్రించడంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. డీజే శబ్దాల వల్ల కలిగే ఇబ్బందులు, అనర్థాలపై ఉత్సవాలకు ముందుగానే మండల ప్రజలకు అవగాహన కల్పించడంలో ఎస్సై సఫలీకృతులయ్యారు. దీంతో డీజేలకు దూరంగా డప్పు వాయిద్యాలు , మేళతాళాలు, కోలాట నృత్యాలతో భక్తులు గణనాథులను ఊరేగిస్తూ నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు. చింతకాని, కొదుమూరు, పందిళ్ళపల్లి గ్రామాల్లో జరిగిన శోభ యాత్రలో తహసీల్దార్ డి కరుణశ్రీ పాల్గొని యువతకు పలు సూచనలు చేశారు. యువతను అవగాహనతో భాగస్వాములను చేస్తూ గణేష్ నిమజ్జనాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంపై మండల ప్రజలు ఎస్సై నరేష్ ను అభినందిస్తున్నారు.

# ఘనంగా మహా అన్నదానం



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** పట్టణంలోని బస్టాండ్ సెంటర్ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమానికి వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భక్తులు అన్నప్రసాదాన్ని సేకరించారు. మంగళవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం భక్తులు లెక్క చేయలేదు. సుమారు 5వేల మంది భక్తులు అన్నప్రసాదాలను సేకరించారు. ఆలయ కమిటీ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లను బస్టాండ్ ఆవరణంలో వేసి అన్నదాన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అన్నదానం పూర్తయ్యేంత వరకు కూడా వర్షం కురవకపోవడంతో భక్తుల తాకిడి పెరుగుతూ వచ్చి ప్రతి ఏడాది వలె టార్గెట్ పూర్తి చేశామంటూ ఇది ఆ భగవంతుడి దయనంటూ ఆలయ కమిటీ సంతోషాన్ని వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కర్పూరపు సత్యనారాయణ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కురిశెట్టి నాగబాబునాయుడు, పచ్చ సత్యనారాయణ, గొట్టాపు వెంకట అప్పారావు, పొలిశెట్టి రామారావు, రాంబాబు, సత్యనారాయణ, వెంకన్న, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన గణపయ్య



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురంమున్సిపాలిటీలోని గణపయ్యలు బుధవారం గంగమ్మ ఒడికి చేరారు. ఈ సందర్భంగా నృత్యాలు, డప్పు శబ్దాలతో పుర వీధులలో ఊరేగింపు చేశారు. తీర్థాలలో ఏర్పాటు చేసిన నిమజ్జన పాయింట్ వద్దకు పెద్ద ఎత్తున్న విగ్రహాలు చేరాయి. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు. ఇబ్బందులు తలెత్తకుండా తహశీల్దార్ వినయేందర్‌రెడ్డి అక్కడే ఉండి పూర్తి స్థాయిలో పర్యవేక్షించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో తొమ్మిదిరోజులు పూజలు అందుకున్న వినాయకుడు ప్రశాంతంగా తరలివెళ్లిపోయాడు.

# పిడిఎస్‌యుకు పలువురు రాజీనామా

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పిడిఎస్‌యుకు పలువురు రాజీనామా చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ నేతృత్వంలో జిల్లా కమిటీకి చెందిన 23 మంది బుధవారం రాజీనామా చేసినట్లు తెలిపారు. పిడిఎస్‌యు నాయకత్వంలో మార్గదర్శకత్వం, సమన్వయం లేకపోవడంతో పాటు అప్రజాస్వామిక విధానాలు అవలంభిస్తున్నందునే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యక్తిగత ధోరణులు, గ్రూప్ రాజకీయాల కారణంగానే పిడిఎస్‌యు నుంచి బయటకు వచ్చినట్లు వంగూరి వెంకటేష్ తెలిపారు. రాజీనామా చేసిన వారిలో సాధిక్ పాషా, యశ్వంత్, శశికిరణ్, వినయ్, సిలార్ పాషా, హరిశ్చంద్ర ప్రసాద్ ఉన్నారు.

## పిడిఎస్‌యు నుంచి వంగూరి బహిష్కరణ...

పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శిగా, డివిజన్ కమిటీ సభ్యులుగా ఉన్న వంగూరి వెంకటేష్‌ను పిడిఎస్‌యు మాస్‌లైన్ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి సివై పుల్లయ్య తెలిపారు. సమావేశాలకు రాకపోవడం, చందాల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న కారణంగానే ఆయనను బహిష్కరించినట్లు పుల్లయ్య తెలిపారు. వంగూరి వెంకటేష్ గత కొంత కాలంగా కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని అవకాశవాద రాజకీయాలు, పెడ ధోరణుల కారణంగా ఇతన్ని బహిష్కరిస్తున్నట్లు పుల్లయ్య తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో జిల్లా కారకార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ఉన్నారు.

# సాంకేతిక సూచనలు పాటించి అధిక దిగుబడి పొందండి



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** రైతులు పత్తి పంటకు సంబంధించి శాస్త్ర సాంకేతిక సూచనలతో సరైన సమయంలో అధికారుల సిఫారసులను అమలు చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి కర్నాటి ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు. రఘునాథపాలెం మండల పరిధిలోని హర్యాతండా గ్రామంలోని పత్తి రైతులకు పత్తి పంటలో మొక్కల పెరుగుదల,నియంత్రణకు ఉపయోగించే ప్లాంట్ గ్రోత్ రెగ్యులేటర్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంటలో మొక్కల పెరుగుదల, పూత, పిందె, కాయల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సరైన మోతాదులో ప్లాంట్ గ్రోత్ రెగ్యులేటర్‌ను వినియోగించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాతోని లిఫ్ట్‌కు అద్దె ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు



**ప్రజాపక్షం/పెనుబల్లి:** పెనుబల్లి మండలం పెనుబల్లి రాతోనిలిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్లు దొంగలపాలు కావడంతో ప్రస్తుత పంటలను ఆదుకునేందుకు గంగాదేవిపాడు గ్రామానికి చెందిన సీనియర్ మోస్ట్ నాయకులు కనగాల సాంబశివరావు రైతుల బాధను అర్థం చేసుకొని సుమారు 2.50 లక్షలు సొంత ఖర్చులతో అద్దె ట్రాన్స్ఫార్మర్ (750 వాట్స్) ను రైతులకు అందించారు. ఈ సందర్భంగా బుధవారం రాతోని లిఫ్ట్ కమిటీ సభ్యుల సమావేశంలో సాంబశివరావు వెల్లడి చేసి పెనుబల్లికి ట్రాన్స్ఫార్మర్‌ను తెప్పించారు. రాథోని లిఫ్ట్ నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ పూర్తయింది. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు సమయం పడుతుందని ఇరిగేషన్ శాఖ అధికారులు వెల్లడించారు. ప్రస్తుత పంటను కాపాడేందుకు రైతుల బాధను అవసరాలను అర్థం చేసుకున్న సాంబశివరావు రైతుల తరపున నిలబడి సొంత ఖర్చులతో పంట పండించేంతవరకు అద్దె ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి రైతులను ఆదుకున్నారు. ఈ సందర్భంగా నాతోని లిఫ్ట్ ఆయకట్టు రైతులు సాంబశివరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# హరిణి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి



**-గ్రామస్తులు, విద్యాసంఘాలు, మహిళా సంఘాల ధర్నా**
**-24 గంటలలోపు నిందితుడిని అరెస్ట్ చేయాలని ఎస్పీకి తుమ్మల ఆదేశం**

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలం కేంద్రంలోని వెంగన్నపాలెం గ్రామ నివాసి ఇంద్రపల్లి సతీష్, రాజేశ్వరి దంపతుల కుమార్తె నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్న ఇంద్రవల్లి హరిణి మృతి పై పోలీసులు సమగ్ర విచారణ జరిపి, మృతికి కారకులైన నిందితులను తక్షణమే అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించి, చట్టపరమైన చర్యలు తీసుకొని, హరిణికి న్యాయం చేయాలని బుధవారం గ్రామస్తులు, విద్యాసంఘాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తనికెళ్లలోని గ్రేస్ నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్న హరిణి సెలవులు కావడంతో పిన్ని గారి ఇంటికి వెళ్లి అక్కడ నుండి తన స్వగ్రామంలో ఇంటికి వచ్చి ఇంట్లోనే హరిణి మృతి చెండటం చాలా బాధాకరం అని అన్నారు. నర్సింగ్ విద్యను పూర్తి చేసి తన కుటుంబానికి ఎంతో ఆసరాగా నిలుస్తుందని కోటి ఆశలతో చూస్తున్న హరిణి కుటుంబానికి తీవ్ర నష్టం జరిగిందని ఈ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. విద్యార్థినులపై మహిళలపై రోజురోజుకు హత్యాచారాలు, మానభంగాలు, దాడులు పెరిగిపోతున్నాయని, కానీ పోలీస్ శాఖ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న తీరు యావత్ మహిళా లోకం సిగ్గు పడుతుందని విమర్శించారు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో ఇలాంటి ఘటనలు చూసాం కానీ, అవి గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించడం నేడు చూస్తున్నామని అన్నారు. మహిళల విద్యార్థినిల చట్టాలు కఠినంగా అమలు చేయాలని నేడు కనీసం మహిళలు విద్యార్థినిలు బయటకు వెళ్లి సురక్షితంగా ఇంటికి వచ్చేంతవరకు నమ్మకం కలగడం లేదని పసిబిడ్డ నుండి పండు ముసలి వరకు మహిళలపై అత్యాచారాలు, మానభంగాలు, హత్యలు జరుగుతూనే ఉన్నాయని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కట్టిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. హరిణి మృతికి అనేక రకాలైనటువంటి అనుమానాలు సందేహాలు కలుగుతున్నాయి కాబట్టి హరిణి మృతికి గల కారణాలను సమగ్ర విచారణ జరిపించి, కారకులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని.

## ధర్నా సమయంలో ధర్నా వద్దకు చేరుకున్న తుమ్మల..



నర్సింగ్ విద్యార్థి ఇంద్రపల్లి హరిణిని హత్య చేసిన నిందితులను 24 గంటల లోపు అరెస్ట్ చేయాలని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు ఫోన్ ద్వారా ఆదేశించారు. రేపు సాయంత్రం లోగా అరెస్టు చేసి నివేదికనందించాలని సూచించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నర్సింగ్ విద్యార్థిని హత్య విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. విద్యార్థిని తల్లి రాజేశ్వరి నుంచి వివరాలను మంత్రి తుమ్మల అడిగి తెలుసుకున్నారు. ఇంటి పక్కన ఉన్న యువకుడు అతను కుటుంబ సభ్యులు కలిసి తన కుమార్తెను హత్య చేసినట్లు ఆమె మంత్రికి తుమ్మలకు వివరించింది.

# ఏఎన్ఎంలు, ఆశాలపై డేటా భారం తొలగించాలి



**ప్రజాపక్షం/ఇల్లందు:** ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలను అనవసర డేటా ఎంట్రీలు, సర్వేల పేరుతో ఇబ్బంది పెట్టడం తగదని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి భూక్య శివనాయక్ అన్నారు. కుష్టు సర్వేలో ఓటీపీలు అడిగే విధానంతో గ్రామీణుల్లో అనుమానాలు, భయాలు నెలకొంటున్నాయని తెలిపారు. వైద్య సిబ్బందిపై డేటా భారం తొలగించి, ఓటీపీ విధానాన్ని తక్షణమే రద్దు చేసి ప్రాథమిక వైద్య సేవలకే పరిమితం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇల్లందులో ఘనంగా మహా అన్నదానం



**ప్రజాపక్షం/ఇల్లందు:** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఇల్లందు పట్టణం అంబజార్ 17వ వార్డు, కళాస్ బస్తీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మహా అన్నదానం నిర్వహించారు. ఆహ్వానం మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ ఫౌండర్ మెంబర్ దిండిగల రాజేందర్ పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ టౌన్ మాజీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, టౌన్ నాయకులు రాచపల్లి శ్రీనివాస్, ఎండీ అమీర్, యువజన నాయకుడు మునిగంటి శివ, తెలంగాణ ఉద్యమకారుడు రాంలాల్ పాసి పాల్గొన్నారు.

# గుండాల పిహెచ్‌సికి తక్షణమే వైద్యున్ని నియమించండి



**ప్రజాపక్షం /గుండాల :** గత రెండునెలలుగా గుండాల ప్రాథమిక వైద్య కేంద్రంలో వైద్యులు లేక రోగులు నాన అవస్థలు పడుతున్న విషయాన్ని కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె ఖదీర్ బుదవారం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లను ప్రత్యేకంగా కలసి వినతి పత్రం అందించి వివరించగా అందుకు వారు స్పందించి డిఎంఅండ్‌హెచ్‌ఓ ఫోన్ చేశారని ఖదీర్ వివరించారు. డిప్యుటేషన్, రొటేషన్ పద్దతి కాకుండా పరిమినెంటు డాక్టర్ నియమించేందుకు డిఎంఅండ్‌హెచ్‌ఓ హామిఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊకె బుచ్చయ్య, వాంకుడోత్ బీకోజి, ఖాసీం, భరత్, వాసం శ్రీకాంతు, తదితరులు ఉన్నారు.

# ఈకేవైసీ లేకుంటే సబ్సిడీ కట్

**-అక్టోబర్ 1 నుంచి కొత్త నిబంధనలు**

**ప్రజాపక్షం/కూసుమంచి:** ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ఈకేవైసీ పూర్తి చేయని గ్యాస్ వినియోగదారులకు అక్టోబర్ 1 నుంచి సబ్సిడీ నిలిచిపోనుంది. ఈకేవైసీ పూర్తి చేసిన వారికి యథావిధిగా సబ్సిడీ వర్తిస్తుంది. చేయని వారికి మార్కెట్ ధరకు 5లేదా 10కిలోల సిలిండర్లు మాత్రమే అందనున్నాయి. ఈకేవైసీని గ్యాస్ డెలివరీ సమయంలో, డీలర్ వద్ద లేదా సంబంధిత గ్యాస్ సంస్థల యాప్‌ల ద్వారా పూర్తి చేసుకోవచ్చు. కూసుమంచి ఇండేన్ వినియోగదారులు 9603411198, 7036736676 నంబర్లలో సంప్రదించాలని గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం కోరింది. గ్యాస్ కోసం ముందుగా బుకింగ్ చేసి, ఓటీపీ చెప్పిన తర్వాతే సిలిండర్ తీసుకోవాలి.

# అసంపూర్తి వంతెన పనులతో అవస్థలు

**-ఎర్రమట్టితో బురదమయం**
**-తాత్కాలిక రహదారి ఏర్పాటు చేయాలి**



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండలం కమలాపురం, సూరంపాలెం గ్రామాల మధ్య నిర్మించిన రెండు వంతెనల పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రారంభమైన పనులు గుత్తేదారు నత్తనడకన చేపట్టడంతో ఇప్పటికీ పూర్తికాలేదని గ్రామస్తులు పేర్కొన్నారు. వంతెనల వద్ద రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఇటీవల ఎర్రమట్టి పోయగా వర్షాలకు బురదమయమై వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి వంతెనల వద్ద బీటీ రహదారి ఏర్పాటు చేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పంటలకు జీవం పోసిన వానలు

**- ఆనందంలో రైతులు**

**ప్రజాపక్షం/పాల్వంచ :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాన్ ప్రభావంతో మండల వ్యాప్తంగా కురుస్తున్న మోస్తరు వర్షాలు పంటలకు జీవం పోస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో ఎండలు మండిపోతున్నాయి. సరైన సమయంలో వర్షాలు లేకపోవటంతో పత్తి మొక్కలు వాడిపోతున్నాయి. వరి చేలు బీటలు వారే దశకు చేరుకొన్నాయి. దీనితో పంట దిబడి రాదని రైతాంగం దిగాలు పడుతున్నది. అప్పుల పాలవుతామని రైతులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు పంటలకు జీవం పోస్తున్నాయని రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రానున్నది బిఆర్ఎస్ సర్కారే : రేగా



**ప్రజాపక్షం/గుండాల :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుష పాలన సాగిస్తుందని రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షులు, మాజిశాసన సభ్యులు రేగా కాంతారావు అన్నారు. బుదవారం మండలంలో పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి ప్రజా సంక్షేమ పథకాలు ఎక్కడికక్కడే ఆగిపోయిన పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. ప్రతి పక్ష పార్టీలపై తప్పుడు కేసులు పెడుతూ భౌతిక దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న ఘనపతి మండపాలకు వెల్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టిజెఎస్ పార్టీకి చెందిన గొళ్ళపల్లి రమేష్ ఆద్వర్యంలో సుమారు ముప్పై కుటుంబాలకు చెందిన కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తెల్లం భాస్కర్, మోకాళ్ళ వీరస్వామి, గడ్డం వీరన్న, వట్టం రవి, సయ్యద్‌అజ్జు, అటికం నాగేశ్వరరావు, తాటి క్రిష్ణ, గడ్డం రమేష్, నిట్టా రాములు, సుదాకర్, లలిత, ప్రమోద్, చంద్రకళ పాల్గొన్నారు.

# రైతులకు రుణాలు



**ప్రజాపక్షం/పాల్వంచ :** సహకార బ్యాంకు ద్వారా రైతులకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో పాలక వర్గం సమావేశం బుదవారం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ డిసిసిబీ ద్వారా రైతులకు ఎల్‌టి లోన్‌లు ఎకరానికి 5 లక్షల వరకు 10.5 శాతం వడ్డీపై ఇవ్వనున్నారని చెప్పారు. దీర్ఘకాలిక రుణాలలో ట్రాక్టర్లు, గేదెలు, మేకలు, గొర్రెలు వంటి వాటికి ఇస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంత రైతులకు గృహ నిర్మాణాల కోసం 11.00 శాతం వడ్డీతో 30 లక్షల వరకు ఇస్తారని అన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిసిసిబి బ్యాంకు మేనేజర్ ఏ. స్వప్న, సూపర్‌వైజర్ ఎస్. పూర్ణచందర్‌రావు, ఎఫ్.ఎల్.సి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, జరబన సీతారాంబాబు,చౌగాని పాపారావు, సొసైటీ సిఈఓ జి. లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

# కనకం ఉపేందర్‌కు పరామర్శ



**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలం మోట్లగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని చింతలపాడు గ్రామానికి చెందిన కనకం ఉపేందర్‌ను బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు మనిషా లక్ష్మీ పరామర్శించారు. ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని అండగా నిలుస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో స్దానిక బీఆర్ఎస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# పశుసఖీలకు జీవాల పెంపకంపై శిక్షణ



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఐటీసీ బంగారు భవిష్యత్ కార్యక్రమం ద్వారా బైఫ్, వైడీవో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 22, 23తేదీల్లో గ్రామీణ ప్రాంతాలకు చెందిన గొర్రెలు, మేకల పెంపకంలో ఉన్న 30 మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. జీవాల పెంపకం, వ్యాధులు, నివారణ చర్యలు, ప్రథమ చికిత్సపై సారపాక పశువైద్య సహాయ శస్త్ర చికిత్సాధికారి డాక్టర్ బాలకృష్ణ శిక్షణ అందించారు. శిక్షణ పొందిన పశుసఖీలకు ప్రథమ చికిత్సకు అవసరమైన మందుల కిట్లను అందజేశారు. మోరంపల్లిబంజర వీఓఎల్ గణేష్ మాట్లాడుతూ జీవాలకు వచ్చే వ్యాధులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో బైఫ్ ప్రతినిధి సదయ్య, వైడీవో ప్రాజెక్టు డైరెక్టర్ కృష్ణ, ప్రాజెక్టు కోఆర్డినేటర్ నాగరాజు, సిబ్బంది, వివిధ మండలాలకు చెందిన 30 మంది పశుసఖీలు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ప్రాంతాలను పరిశీలిస్తున్న అధికారులు




**ప్రజాపక్షం/కారేపల్లి:** వినాయక విగ్రహాల నిమజ్జనం నేపథ్యంలో సింగరేణి మండలంలోని చెరువు ప్రాంతాలను తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల అధికారుల బృందం పరిశీలించింది. మండల పంచాయితీ అధికారి మల్లెల రవీంద్రప్రసాద్, ఎస్ఐ బైరు గోపి తదితరులు నిమజ్జన ప్రాంతాలను సందర్శించి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచనలు చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో నిమజ్జన ఊరేగింపులో ప్రజలు ఉత్సాహంతో లోతైన ప్రాంతాల్లోకి వెళ్లే అవకాశం ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ లోతైన నీటిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్నారులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకురావద్దని అధికారులు సూచించారు. భాగ్యనగర్ తండాలోని బొడ్రస్‌కుంట చెరువును పరిశీలించిన సమయంలో సర్పంచ్ బానోత్ హీరాలాల్, పంచాయితీ కార్యదర్శి పెండ్రా అనిల్ కుమార్, ఆర్ఐ బి జగదీశ్, ప్రశాంత్, వార్డు సభ్యులు భూక్యా కిషన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ ఎన్నికల సందడి




**-బరిలో ఇద్దరు**
**- డా.ఎస్ఎల్ కాంతారావు, చల్లగుళ్ల మధ్య పోటీ**
**- నేడు నామినేషన్లు, అక్టోబర్ 4న ఎన్నికలు**

**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలంలో రెడ్‌క్రాస్ ఎన్నికల సందడి హాట్‌హాట్‌గా ఉంది. విపత్కర పరిస్థితుల వేళ మారుమూల ఏజెన్సీప్రాంతాల్లో వైద్య సేవలు అందించే ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖల నిర్వహణ పదవీ కాలం ముగియడంతో ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైంది. మొత్తం 15 మంది మేనేజింగ్ కమిటీ సభ్యుల ఎన్నికకు ఈ 24న (నేడు) నామినేషన్లు స్వీకరిస్తారు. 25న నామినేషన్ల పరిశీలన, 26న ఉపసంహరణ, అభ్యర్థుల తుదిజాబితా ప్రకటన ఉంటుంది. అక్టోబర్ 4వ తేదిన జిల్లా కలెక్టరేట్‌లో 2548 సభ్యులు ఓటు వేసేందుకు ఎన్నికలు నిర్వహిస్తారు.

**పోటీలో ఇద్దరు :** రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహణ కమిటీ ప్రధాన పదువుల భరిలో కేవలం ఇద్దరే ఉన్నారు. అందులో ఒకరు డా.ఎస్ఎల్ కాంతారావు కాగా, మరొకరు పట్టణానికి చెందిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యదర్శి చల్లగుళ్ల నాగేశ్వరరావు. క్వెస్ట్ డయాగ్నిస్టిక్ రాజారెడ్డి సైతం భరిలో ఉండాల్సి ఉండగా ఆయన పోటీ నుండి తప్పుకున్నారు.వయస్సు రిత్యా ఆయన నియోజకవర్గ లేదా మండల స్థాయి పదవుల్లో ఉండేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. పట్టణానికి చెందిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పరిమి సోమశేఖర్, గాంధీపథం అధ్యక్షులు బూసిరెడ్డి శంకర్ రెడ్డి సైతం భరిలో ఉంటారనే వార్తలు వచ్చినప్పటికీ నిర్ణీత సమయానికి వారు నామినేషన్ పత్రాలు తీసుకోకపోవడంతో పోటీ ఇద్దరి మధ్యే పరిమితమైంది.

**గెలుపై ఎవరి ధీమా వారిదే :** అధ్యక్ష రేసులో ఉన్న డా.ఎస్ఎల్ కాంతారావు, చల్లగుళ్ల నాగేశ్వరరావులు గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. డా.ఎస్ఎల్ కాంతారావు తన 15 మంది గల కమిటీతో, 13 మంది సభ్యులతో కలిసి చల్లగుళ్ల నాగేశ్వరరావు నేడు నామినేషన్ వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. సుదీర్ఘకాలం పాటు రెడ్‌క్రాస్ సేవలు అందించిన డా. ఎస్ఎల్ కాంతారావు గెలుపు ఖాయమని పలువురు అభిప్రాయపడుతుండగా, ఈ సుదీర్ఘకాలంలో లెక్కల్లో పారదర్శకత లోపించిందనే ప్రచారం సాగుతోంది. డా. కాంతారావు రక్తనిధి తీసుకురావడంతో పాటు మారుమూల ప్రాంతాల్లో కమ్యూనిస్టు హెల్త్ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. గత 50ఏళ్లకు పైగా వైద్య వృత్తిలో ఉన్న ఆయన భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలలో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించారు. డాక్టర్ ఉద్యోగం చేస్తూనే రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహణను భుజాన ఎత్తుకుని అనేక వైద్యసేవా కార్యక్రమాలు నిర్వహించారు. తలసేమియా సికిల్‌సెల్ అనీమియా వార్డుల ఏర్పాటుకు కృషి చేశారు. రక్తనిధి ఏర్పాటుకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు లభించింది. ఆపదసమయాల్లో రక్తం కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా రెడ్‌క్రాస్ ద్వారా ఏర్పాటు చేసిన బ్లడ్‌బ్యాంక్ ఎందరోప్రాణాలకు భరోసాగా నిలిచింది. తాజాగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని క్యాన్సర్ నిర్ధారణ సెంటర్ ఏర్పాటుకు ముందు వరుసలో నిలిచారు. అయినప్పటికీ ఆర్‌టిఐ ఫిర్యాదులు ఆయన కార్యకలాపాలపై చాలా వచ్చాయని, వాటిని కప్పిపుచ్చుకునేందుకు ఆర్థిక పలుకుబడిని ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇక చల్లగుళ్ల నాగేశ్వరరావు సైతం తన వర్గంతో పోటీలో ఉండగా తానే గెలుస్తానంటూ చెప్పుకొస్తున్నారు. సుదీర్ఘకాలంపాటు సేవలు అందిస్తున్నట్లు చేసిన కొందరు వారి హయాంలో లెక్కలు సరిగా లేవని, ఆర్థిక దుర్వినియోగం, దోపిడీ చోటు చేసుకుందని అంటున్నారు. ఏక పక్ష కమిటీ ఎక్కువ కాలంపాటు కొనసాగితే సేవా కార్యక్రమాలు అనుకున్నస్థాయిలో ముందుకు సాగవని అంటున్నారు. రెడ్‌క్రాస్‌లో సభ్యులుగా ఉన్న వారంతా దీనిని ఆలోచన చేయాలని, నూతన కమిటీని ఎన్నుకోవడం ద్వారా సేవా కార్యక్రమాలు మరింత చురుకుగా ముందుకు సాగుతాయని తెలిపారు. చల్లగుళ్ల నాగేశ్వరరావు సైతం పట్టణంలో ఆ ఆస్పత్రి నిర్వహిస్తూ వ్యాపారవేత్తగా ఉన్నారు. తన కుమార్తె అల్లుడు వైద్యులుగా ఉన్న ఆ ఆస్పత్రి ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు పేదలకు వీలైనంత తక్కువ ధరలకు కొన్ని సందర్భాల్లో ఉచితంగా కూడా వైద్య సేవలు అందిస్తున్నారు. మొత్తం మీద రెడ్‌క్రాస్ ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. ఇరువర్గాలూ గెలుపుపై ధీమావ్యక్తం చేస్తుండగా తమదైన శైలిలో సభ్యులతో మంతనాలు జరుపుతూ వచ్చే నెల 4వ తేదిన జరిగే ఎన్నికల్లో గెలుపుకోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం



**ప్రజాపక్షం/కారేపల్లి:** వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సంద ర్భంగా సింగరేణి మండలం గుంపెళ్ల గూడెంలో గణనాథుడి నిమజ్జన వేడుక లు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుగులోత్ కృష్ణవేణి, వీరబాబు ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక పూజల అనంతరం భక్తులు ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. గణపతి నామస్మరణలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గణనా థుడి వద్ద పూజించిన లడ్డూలను వేలం వేయగా గుగులోత్ హస్సేన రూ 6,300కు, బానోత్ పవన్ రూ 3,600కు దక్కించుకున్నారు. రెండు లడ్డూలకు కలిపి రూ 9,900లు వచ్చినట్లు ఉత్సవ కమిటీ సభ్యుడు గుగులోత్ ప్రసాద్ తెలిపారు. కమిటీ సభ్యులు రామ్ కుమార్, రమేష్, చైతన్య, పవన్, శ్యామ్‌రాజు, వీరన్న, కుమార్, ప్రవీణ్, అరవింద్, ఆనంద్, విజయ్, అశోక్, రవి, నారాయణ, నరేష్, వీరు, శశి, వినోద్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూను దక్కించుకున్న నీరజా జ్యూయలరీ అధినేత



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మండలంలో బంగారు వెండి వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకుడి చేతిలోని లడ్డూ ప్రసాదానికి నిర్వహించిన వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది. ఈ వేలంపాటలో నీరజా జ్యూయలరీ అధినేత కంచర్ల శ్రీనివాస్ రూ.3,47,116లకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. వేలం పాటలో శ్రీ లక్ష్మీ శ్రీనివాస్ జ్యూయలరీ అధినేత దుగ్గి సతీష్, కంచర్ల శ్రీనివాస్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. చివరకు కంచర్ల శ్రీనివాస్ అత్యధికంగా రూ.3 లక్షల 47 వేల 116లు పలికి లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా బంగారు వెండి వర్తక సంఘం ప్రతినిధులు, వ్యాపారులు, భక్తులు పాల్గొన్నారు. లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న కంచర్ల శ్రీనివాస్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

## సైకిల్‌పై బాల వినాయకుడి ఊరేగింపు



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ వీధిలో చిన్నారుల ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి వేడుకలు ఆకట్టుకున్నాయి. వీధి చిన్నారులు ఏర్పాటు చేసిన బాల వినాయకుడికి తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు, హారతులు నిర్వహించారు. నవరాత్రుల ముగింపు సందర్భంగా వినాయకుడి ప్రతిమను సైకిల్‌పై అందంగా అలంకరించి చిన్నారులు భక్తిగీతాల నడుమ వీధుల్లో ఊరేగించారు. అనంతరం అన్నదైవం జలాశయంలో సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనలో జర్నలిస్టులకు చేదు అనుభవం

**-ఈఈ, డీఈలపై మీడియా ప్రతినిధులు అసంతృప్తి**



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవంలో జర్నలిస్టులకు చేదు అనుభవం ఎదురైంది. డీసీ పాయింట్ వద్ద ముగ్గురు రాష్ట్ర మంత్రులు పాల్గొన్న బహిరంగ సభకు ప్రత్యేక ప్రెస్ గ్యాలరీ ఏర్పాటు చేయకపోవడంతో మీడియా ప్రతినిధులు కవరేజీలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాష్ట్ర మంత్రులు హాజరయ్యే కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు వస్తారని తెలిసినా, కనీస మీడియా సౌకర్యాలపై ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. పంప్‌హౌస్ వద్ద భోజన సదుపాయం కల్పిస్తామని ముందుగా సమాచారం ఇచ్చినా, అక్కడ కూడా మీడియా ప్రతినిధులకు తగిన ఏర్పాట్లు కనిపించలేదని పేర్కొన్నారు. ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రెస్ గ్యాలరీ, భోజన సదుపాయాల వంటి కనీస ఏర్పాట్లపై మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ఈఈ, డీఈలు ఎందుకు శ్రద్ధ చూపలేదని జర్నలిస్టులు ప్రశ్నించారు. భవిష్యత్తులో ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ కార్యక్రమాల్లో మీడియాకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని పినపాక నియోజకవర్గ మీడియా ప్రతినిధులు కోరారు.

## తులస్య, భిక్య తండాల్లో ఘనంగా అన్నదానం



**ప్రజాపక్షం/కారేపల్లి:** వినాయక చవితిని పురస్కరించుకుని అప్పాయిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని తులస్యతండా, భిక్య తండాల్లో మహా అన్నదాన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తులస్య తండాలో భూక్యా కస్న, కమిలి, భూక్యా విజయ్, కవిత, భూక్యా వినయ్, జ్యోతి, భూక్యా అశోక్, సాల్కు(అను)దాతలుగా వ్యవహరించారు. భిక్య తండాలో అన్నదానాన్ని సర్పంచ్ దండు ప్రవీణ్ ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదం అందించారు. అప్పాయిగూడెంలోని గణపతి లడ్డూను వేలం వేయగా మోడెం వెంకన్న, కృష్ణవేణి దంపతులు రూ 42,500కు దక్కించుకున్నారు. దాతలు, లడ్డూ వేలంలో పాల్గొన్న దంపతులను సర్పంచ్ దండు ప్రవీణ్ అభినందించారు. ఈకార్యక్రమాల్లో మొట్లగూడెం సర్పంచ్ పొడుగు పెంటయ్య, కార్యదర్శి కృష్ణవేణి, ఎస్ఎన్ నాగుల్ నాయక్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ప్రాంగణంలో శ్రమదానం




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** నేలకొండపల్లి మండలం సింగారెడ్డిపాలెం గ్రామంలోని అంగన్వాడీ పాఠశాల ఆవరణలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. చిన్నారులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమేలక్ష్యమని నాయకులు తెలిపారు.

## వానొచ్చింది.. పంటకు ఊపిరొచ్చింది

**- మడుల్లో జలకళ.. రైతుల్లో హర్షం**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కుండపోత వానతో జిల్లాల్లో పంట పొలాలకు జీవకళ సంతరించుకుంది. ఈ వానొచ్చి పంటలకు ఊపిరిచ్చిందంటూ రైతులు చర్చించుకుంటున్నారు. కొద్ది రోజులుగా వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతులు ఈ వాయుగుండం ఊరటనిస్తోంది. పొలాల్లోని మడుల్లోకి నీరు చేరడంతో ఎండుతున్న పంటలకు కొత్తజీవం వచ్చినట్లయింది. వరి పత్తి మిరప మొక్కజొన్న తదితర పంటలకు ఈ వర్షం ప్రయోజనకరంగా మారింది. నేలలో తేమ పెరగడంతో మొక్కలు ఏపుగా ఎదిగే అవకాశం ఉంది. పలుచోట్ల మడులు నీటితో నిండిపోవడంతో పల్లె ప్రాంతాల్లో పచ్చదనం పరుచుకుంటోంది. చెరువుల కుంటల్లోకి సైతం వరదనీరు చేరుతుండటంతో సాగునీటి భరోసా పెరిగింది. పంటల కీలక దశలో కురిసిన వర్షం రైతుల్లో ఆశను చిగురింపజేసింది. దీంతో సాగు పనులు ముమ్మరమయ్యాయి. ఇదిలా ఉండగా భారీ వర్షాలు మరింతకాలం కొనసాగితే పొలాల్లో నీరునిలిచే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికార్లు సూచిస్తున్నారు.

## ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రస్తుత పరిస్థితులలో ప్రతీ ఒక్కరూ ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్.మంగళ సూచించారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ హాస్పిటల్ లో బుధవారం ఆయుర్వేద దినోత్సవం ను నిర్వహించారు. తొలుత మహర్షి ధన్వంతరి చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైద్య శిభిరం ను నిర్వహించారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆయుర్వేద గొప్పతనం ను వివరించారు. ఔషధ మొక్కల వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రాజా, డాక్టర్.నీలిమ, ఫార్మసిస్ట్ మాన్సింగ్ యోగా ఇన్ స్ట్రక్చర్ క్రాంతి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీగణపతి కళ్యాణం



**ప్రజాపక్షం/దుమ్ముగూడెం:** వినాయక నవరాత్రుల ముగింపు సందర్భంగా బుధవారం హెడ్లాక్ వద్ద గణపతి దేవాలయంలో ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో గణపతి, సిద్ధి, బుద్ధి ఉత్సవమూర్తుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నదానం చేపట్టారు. దుమ్ముగూడెం గ్రామంలోనూ యువత ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. అనంతరం హెడ్లాక్ నుంచి గణనాథుడి శోభాయాత్ర నిర్వహించి పవిత్ర గోదావరిలో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, భక్తులు, దుమ్ముగూడెం, వర్క్‌షాప్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాధుడు

-జోరుగా కురిసిన వర్షం...తగ్గని భక్తి
-మూగబోయిన డీజేలు...పురాతన సంస్కృతికి స్వాగతం
-డప్పు మేళాలు, గిరిజన నృత్యాలు, కోలాటాలతో నిమజ్జన శోభ





**ప్రజాపక్షం/వైరా:** తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాధుడు బుధవారం గంగమ్మ ఒడికి చేరాడు. జోరుగా వర్షం కురుస్తున్నా భక్తుల ఉత్సాహం ఏ మాత్రం తగ్గలేదు. వైరా మున్సిపాలిటీ మండల పరిధిలో పెద్ద ఎత్తున నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ముగిశాయి. తొమ్మిది రోజులపాటు మండపాల్లో ప్రత్యేక పూజలు అందుకున్న గణనాధుడిని బుధవారం భక్తులు నిమజ్జనానికి తరలించారు. అయితే ఈసారి వైరాలో నిమజ్జన వేడుకలు గతానికి భిన్నంగా కనిపించాయి. డీజేల హోరుకు స్వస్తి పలికి, సంప్రదాయ వాయిద్యాలు, డప్పు మేళాలు, గిరిజన నృత్యాలు, కోలాటాలతో గణనాధుడిని గంగమ్మ చెంతకు తీసుకెళ్లారు. వైరా నల్ల చెరువు వద్ద నిమజ్జనానికి తరలిన గణనాధుల ఊరేగింపులో ఎలాంటి అంగరంగ వైభవం, భారీ శబ్దాలు లేకుండా భక్తులు సంప్రదాయబద్ధంగా పాల్గొన్నారు. డీజేల స్థానంలో డప్పు మేళాలు, కోలా బృందాలు, గిరిజన కళాకారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీంతో నిమజ్జన వేడుకల్లో పాతకాలపు పండుగ వాతావరణం కనిపించింది. ముఖ్యంగా వైరా మున్సిపాలిటీ 9వ వార్డులో నిర్వహించిన గిరిజన నృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గిరిజన సంప్రదాయ నృత్యాలతో గణనాధుడికి వీడ్కోలు పలికారు.



**గిరిజన సంప్రదాయల నృత్యంలో ఎమ్మెల్యే సందడి**

9వ వార్డులో నిర్వహించిన గిరిజన నృత్య కార్యక్రమాన్ని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ప్రారంభించారు. అనంతరం గిరిజన మహిళలతో కలిసి ఆయన నృత్యంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంప్రదాయ కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**డీజేలు వద్దు....ప్రజల ఆరోగ్యం ముద్దు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ డీజేలు వద్దు...ప్రజల ఆరోగ్యం ముద్దు అని అన్నారు. డీజేల కారణంగా అధిక శబ్ద కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధిక శబ్దాల వలన ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. డీజేలకు దూరంగా ఉండి సంప్రదాయ వాయిద్యాలు, కళారూపాలతో గణనాధుడికి వీడ్కోలు పలికి భక్తులను ఎమ్మెల్యే అభినందించారు. రానున్న రోజుల్లోను ఇలాంటి సంప్రదాయ పద్ధతులను కొనసాగించాలని కోరారు. 9 రోజులపాటు భక్తిశ్రద్ధలతో గణనాధుడు ప్రజలందరికీ సుఖసంతోషాలు, మంచి ఆరోగ్యం ప్రసాదించాలని ప్రతిఒక్కరూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేలా ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. వర్షం కురుస్తున్నా భక్తులు వెనక్కి తగ్గకుండా నిమజ్జన వేడుకల్లో పాల్గొనడం వైరాలో గణేశ్ ఉత్సవాలపై ప్రజలకున్న భక్తికి నిదర్శనంగా నిలిచింది.

# తల్లాడలో ఘనంగా కలశం ఊరేగింపు

-ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు, చిన్నారులు





**ప్రజాపక్షం/ తల్లాడ :** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా తల్లాడ పట్టణంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెరికె నాగేశ్వరరావు నేతృత్వంలో కలశం ఊరేగింపు కార్యక్రమాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. శ్రీనగర్ కాలనీ వాసులు, వ్యాపారస్తులు, వర్తకులు, మహిళలు , చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఊరేగింపును విజయవంతం చేశారు. ఊరేగింపు కొనసాగుతున్న సమయంలో జోరుగా వర్షం కురిసినా భక్తులు ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ఉత్సాహంగా ముందుకు సాగారు. కలశాలతో నృత్యం చేస్తూ భక్తి గీతాలకు అనుగుణంగా నృత్యం చేస్తూ అలరించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు, చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సర్పంచ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, వ్యాపారులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావడంతో తల్లాడ పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు గురివిందల సుధా నాయుడు, కోడూరి రాము, ఆపతి రామారావు, కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 9వ వార్డులో మహా అన్నదానం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ 9వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, పైడిపల్లి శ్రీను, వైరా ఎస్సై పుష్పాల రామారావు ప్రారంభించారు. తొలుత వినయాకుడికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 రోజులపాటు వివిధ రూపాల్లో భక్తుల పూజలు అందుకున్న గణనాధుడు గంగమ్మ ఒడికి చేరుతున్న సందర్భంగా ప్రజలందరిపై వినాయకుడి చల్లని దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వినాయకుడిని ప్రార్ధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యదేవర శ్రీధర్, విలాసాగరం నరేష్, హరి శ్రీనివాసరావు, చెరుకూరి వెంకటేశ్వరరాఉవ, బొల్లేపల్లి శ్రీనివాసరావు, చెరుకూరి కిరణ్, పువ్వాళ్ళ రాజు, అమరనేని కృష్ణ, వీరపనేని చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో మహా అన్నదానం



**ప్రజాపక్షం/తల్లాడ :** తల్లాడ మండలం పినపాక గ్రామంలో సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీ పార్వతి సమేత శ్రీ సోమలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు తాళ్ల జోసెఫ్, మండల నాయకులు వెంకటనారాయణ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో అన్నదానం



**ప్రజాపక్షం/ తల్లాడ :** అన్నారుగూడెం గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ యువకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తల్లాడ మాజీ ఎంపిపి దొడ్డ శ్రీనివాసరావు అన్నప్రసాద కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గణపతి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. యువత సమిష్టిగా ముందుకు వచ్చి అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, గ్రామ సీనియర్ నాయకులు బొమ్మగాని నాదం, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్లు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ మాసం వేడుకలు



**ప్రజాపక్షం/మధిర:** మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారంపై స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు నూతన యూనిఫామ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దోర్నాల శిరీష, పిల్లల ఆరోగ్యకర ఎదుగుదలకు పౌష్టికారహారం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. అంగన్‌వాడీల ద్వారా ప్రభుత్వాలు అందిస్తున్న సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లులంతా అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకుంటూ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, అంగన్‌వాడీ టీచర్ సువార్త, ఆశా వర్కర్ లక్ష్మీ దేవి, అంగన్‌వాడీ ఆయా దివ్య, మాజీ ఉప సర్పంచ్, యువజన కాంగ్రేస్ జనరల్ సెక్రటరీ డోర్నాల వెంకట రవి, చిన్నారులు వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర బార్ అసోసియేషన్ న్యాయవాదుల ధర్నా



**ప్రజాపక్షం/మధిర:** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ పిలుపు మేరకు బుధవారం మధిర కోర్టు ఎదుట న్యాయవాదుల డెత్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ 25లక్షలకు పెంచాలని, న్యాయవాదులందరికి వైద్య సహాయం క్రింద 5లక్షలు, జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10వేలు స్టైఫండ్ ఐదు సంవత్సరాలపాటు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మధిర బార్ అసోసియేషన్ న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చావలి రామరాజు, ఐలూ నాయకులు, న్యాయవాది దిరిశాల జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుడి సన్నిధిలో ఎస్సై ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద వైరా ఎస్సై పుష్పాల రామారావు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాధుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం రెండో వార్డు కౌన్సిలర్ తిరుపతి శివకుమారి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్సై పుష్పాల రామారావును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ గణేష్ నిమజ్జన వేడుకలను వైరాలో ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించిన ప్రజలకు అభినందనలు తెలిపారు. ఇదేవిధంగాను ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేస్ ఉత్సవ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# హరిణి హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి



**- బాధిత కుటుంబానికి అండగా ఉంటాం**
**- ఎంఎల్ఎ కూనంనేని**


**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** నర్సింగ్ విద్యార్థిని హరిణి హత్య కేసులోని నింధితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన హరిణి ఖమ్మంలో నర్సింగ్ చదువుతూ ఇటీవల లక్ష్మీ దేవి పల్లి మండలం లోతువాగులోని బంధువుల ఇంటికొచ్చి ఆ మరుసటి రోజే దారుణ హత్యకు గురైందన్నారు. ఈ సమాచారం తెలిసినవెంటనే కొత్తగూడెం ప్రభుత్వాస్పత్రికి చేరుకున్న ఆయన మృతదేహాన్ని పరిశీలించి కన్నీరుమున్నీరవుతున్న బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థిని ఇలా దారుణహత్యకు గురుకావడం అత్యంత బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు గట్టినిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. హరిణి కుటుంబానికి తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఎంఎల్ఏ వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్ ఉప సర్పంచ్ పాషా తదితరులున్నారు.

# ప్రకృతి ప్రకోపం

**-మండల వ్యాప్తంగా భారీగా ఈదురు గాలులతో వర్షం**
**-నేలరాలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, పగిలిన రేకులు**









**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ప్రకృతి ఒక్కసారిగా తన ఉగ్రరూపాన్ని ప్రదర్శించింది. బుధవారం వీచిన బలమైన ఈదురుగాలులు మండల వ్యాప్తంగా పలు గ్రామాలతో పాటు మోరంపల్లిబంజర్ గ్రామంతో పాటు వేపలగడ్డ ప్రాంతాల్లో తీవ్ర ప్రభావం చూపాయి. క్షణాల్లోనే గాలుల వేగం పెరగడంతో భారీ వృక్షాలు నేలకొరిగి, విద్యుత్ స్తంభాలు విరిగి పడి, విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు ఇళ్లపై, రహదారులపై పడటంతో ఆస్తినష్టం సంభవించింది. విద్యుత్ తీగలు తెగిపడటంతో స్థానికుల్లో భయాందోళన నెలకొంది. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారులపై చెట్లు అడ్డంగా పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రకృతి వైపరీత్యం కారణంగా సంభవించిన నష్టంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. ముఖ్యంగా ఇళ్లపై చెట్లు పడటంతో బాధిత కుటుంబాలు నష్టాన్ని చవి చూశాయి. అదృష్టవశాత్తూ ప్రాణ నష్టం సంభవించకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

**అప్రమత్తతే రక్షణ....**

ఈదురుగాలులు, భారీ వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. విద్యుత్ తీగలు తెగిపడిన ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించడం, విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించడం, నష్టాన్ని అంచనా వేసి బాధితులకు సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రైతులందరూ ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోవాలి

**ఒక రైతు - ఒక గుర్తింపు - సమగ్ర సేవలు**



**ప్రజాపక్షం/చుంచుపల్లి:** చుంచుపల్లి మండలంలోని రైతులందరూ తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐడీ) చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజేశ్వరి సూచించారు. రైతులకు ప్రభుత్వం అందించే వివిధ పథకాలు, వ్యవసాయ సేవలను సులభంగా అందించేందుకు రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. రైతు రిజిస్ట్రేషన్ ద్వారా వరి, పత్తి, మొక్కజొన్న, కంది తదితర పంటల కొనుగోళ్లు, FFS (Framework for Fertolizer Sales) యాప్ ద్వారా ఎరువుల కొనుగోలు, బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, సేవలు, రైతు సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత ప్రయోజనాలను పొందేందుకు ఫార్మర్ ఐడీ ఉపయోగపడుతుందని తెలిపారు. చుంచుపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో సెప్టెంబర్ 22 నుంచి 30వ తేదీ వరకు రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. రైతులు తమకు సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఎఈఓ) వద్ద లేదా మీ సేవ కేంద్రంలో ఫార్మర్ ఐడీ కోసం నమోదు చేసుకోవచ్చని సూచించారు. రైతులు రిజిస్ట్రేషన్ సమయంలో ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నెంబర్ వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

## రామచంద్రపురంలో అన్నదానం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని నేలకొండపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులు, గ్రామస్థులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి సైదులు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు, ముక్కంటి, కుక్కల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లపల్లిలో ఘనంగా గణేష్ నిమజ్జనం





**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండలంలోని వివిధ గ్రామాలు, మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం, భగత్‌సింగ్ సెంటర్, కొమ్మగూడెంలో ప్రతిష్ఠించిన గణనాథుల నిమజ్జనాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిదాలు, మహిళల కోలాటాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి కిన్నెరసాని నదిలో నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి ముందు గణేష్ మండపాల వద్ద లడ్డు, కలశాల వేలం నిర్వహించారు. రామాలయం వద్ద నాతి దుర్గేష్, మౌనిక దంపతులు రూ 18,500కు లడ్డూ, నరెడ్ల నరసింహారావు, శ్రీలత దంపతులు రూ 7,000కు కలశం దక్కించుకున్నారు. భగత్‌సింగ్ నగర్‌లో కసనబోయిన పరమేష్, నీలావతి దంపతులు రూ 21,000కు లడ్డూ, భోగి సర్వేశ్, ఉపేంద్ర దంపతులు రూ 6,500కు కలశం కైవసం చేసుకున్నారు. కొమ్మగూడెంలో కందిమల్ల అఖిల్ రూ 20,700కు లడ్డూ, పానుగంటి వెంకటేశ్వర్లు, మంగ దంపతులు రూ 4,000కు కలశం దక్కించుకున్నారు. ఈకార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, వ్యాపారులు, యువకులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం



**ప్రజాపక్షం/దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామ పంచాయితీ పరిధిలోని పర్ణశాల గోదావరి నది తీరంలో వినాయక నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇల్లందు సమీపంలోని ప్రాంతం నుంచి తీసుకొచ్చిన గణేష్ మహారాజ్ విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకొచ్చి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. భక్తులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నిమజ్జన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గణేష్ నామస్మరణలు, భక్తుల సందడితో పర్ణశాల గోదావరి తీరం పండుగ వాతావరణాన్ని తలపించింది. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా నిర్వాహకులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

## అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలం లోని వివిధ గ్రామాలలో వినాయక విగ్రహాల నిమజ్జనం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రామచంద్రాపురం, రాజేశ్వరపురం, నేలకొండపలి తదితర గ్రామాలలో చివర రోజు అన్నదానం నిర్వహించారు. మండలం లోని రాజారాంపేట లో లడ్డూ వేలం పాట ను నిర్వహించారు. గ్రామానికి చెందిన కంటు రామయ్య కుటుంబ సభ్యులు రూ.80 వేలకు సొంతం చేసుకున్నారు. అదే విధంగా మండపం వద్ద ఉంచిన పెన్ను వేలం పాటను రూ.16,500కు గోనెల ఉపేందర్ దక్కించుకున్నారు. నేలకొండపల్లి లో మండపం వద్ద లక్కీ కూపన్ ద్వారా లాటరీ లో కోరట్లగూడెం గ్రామానికి చెందిన బచ్చలకూరి అన్నపూర్ణ లడ్డూ పొందారు. మండలం లోని వినాయక నిమజ్జనం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తహశీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎస్సై శ్రీనివాసరెడ్డి లు పర్యవేక్షించారు. మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన విగ్రహాలను బౌద్ధక్షేత్రం వద్ద చెరువు, చెరువుమాధారం చెరువు లో నిమజ్జనం చేశారు. వివిధ గ్రామాలలో డీజెలతో ప్రదర్శనలు నిర్వహించటంతో డిజేలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. పలు చోట్ల కమిటి ప్రతినిధులు బాణాసంచాలు కాల్చి.. నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఆనందోత్సాల మధ్య నిమజ్జన కార్యక్రమం ముగిసింది.

## వర్షంలో తడుస్తూ.. వెలుగులు నిలిపిన అధికారి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** వినాయక నిమజ్జన వేడుకల వేళ బుధవారం భారీ వర్షం కురిసినా.. ప్రజల భద్రతకు, విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా విద్యుత్ శాఖ అధికారి జి.రవి స్వయంగా రంగంలోకి దిగారు. వర్షంలో తడుస్తూనే సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ విద్యుత్ లైన్లను పరిశీలించి, తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. నిమజ్జన వేడుకలు ఉత్సాహంగా సాగుతున్న సమయంలో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో నిమజ్జన ఘాట్ పరిసరాల్లో పలుచోట్ల విద్యుత్ లైన్లపై చెట్లు పడటంతో అంతరాయం ఏర్పడింది. దీంతో అప్రమత్తమైన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది వెంటనే రంగంలోకి దిగారు. అధికారి జి.రవి సైతం వర్షాన్ని లెక్కచేయకుండా సిబ్బందితో కలిసి సమస్యాత్మక ప్రాంతాలకు వెళ్లి లైన్లను తనిఖీ చేశారు. తడిసిన వైర్లు, విద్యుత్ లైన్ల పరిస్థితిని పరిశీలిస్తూ అవసరమైన చోట మరమ్మతులు చేయించారు. నిమజ్జన ఘాట్ వద్ద విద్యుత్ సరఫరా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. వర్షం కురిసినా.. విధులకు వెనుకడుగు లేదు అన్నట్టుగా బుధవారం రాత్రి వరకు క్షేత్రస్థాయిలో ఉండి విద్యుత్ సరఫరాను పర్యవేక్షించిన జి.రవి తీరుపై స్థానికులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రశంసలు కురిపించారు. ప్రజల పండుగ సజావుగా సాగేందుకు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన అధికారిని పలువురు అభినందించారు.

# అల్పాబ్ ప్రభావంతో భారీ వర్షాలు

**-బూర్గంపాడులో గాలి వాన బీభత్సం**
**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక**



**ప్రజాపక్షం/ఖమ్మం :** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో భారీ వర్షపాతం నమోదైంది. ఖమ్మం జిల్లాలోనూ బుధ వారం ఉదయం నుంచి ఒక మోస్తారు వర్షం కురుస్తుంది. చాలా కాలం తర్వాత వర్షం పడడంతో పైరులకు ప్రాణం పోసినట్లయింది. మెట్ట పంటలు సైతం వడబడుతున్న సమయంలో తుఫాన్ పుణ్యమా అని వర్షం కురవడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతుంది. ఇదిలా ఉండగా భద్రాద్రి కొత్తగూడెంజిల్లా బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజ



రలో గాలివాన బీభత్సం సృష్టించింది. కొద్ది సేపు ఏమి జరుగు తుందో అర్థం కాలేదు. చుట్టూ చీకటి నల్లటి మేఘాలతో భయంక రంగా గాలులు వీచ డంతో చెట్లు నెలకొరి గాయి. ఇండ్లపై రేకులు ఎగిరిపోయాయి. మనుషులు కూడా కొందరు గాలికి కొట్టుకు పోయి గాయపడ్డారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికా రులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. భారీ వర్షాలు కురుస్తుండడంతో జలాశయాల్లోకి నీరు చేరి ఎల్‌నినో ప్రభావం నుంచి కొంతమేర బయట పడే అవకాశం ఉందని రైతులు ఆశతో ఉన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ప్రజాపక్షం/ తల్లాడ :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గండుగలపల్లిలో బుధవారం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మర్సకట్ల బాబు లు కలిశారు. సిరిపురం మేజర్ ద్వారా వచ్చే నీటిని వీలైనంత త్వరగా వచ్చేలా చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సిరిపురం మేజర్ కాలువ నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయని త్వరలోనే నీటిని విడుదల చేస్తామని రైతులు అధైర్యపడవద్దని, ఇది రైతు పక్షపాతి ప్రభుత్వం అని తెలిపారు.

## తల్లాడలో ఘనంగా కుంకుమార్చన



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండల కేంద్రం శ్రీనగర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా కుంకు మార్చన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు కుంకుమార్చనలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. భక్తుల ఆధ్యా త్మిక విశ్వాసానికి ప్రతీకగా శ్రీ నగర్ కాలనీలో గణేష్ ఉత్సవాలను నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో నిర్వహించడంతో కాలనీలో ఆధ్యాత్మిక వాతావ రణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో గణనాధున్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జోనల్ సభ్యులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, తల్లాడ పట్టణ అధ్యక్షులు జివిఆర్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణనాధుడికి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ప్రత్యేక పూజలు





**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు రాజశేఖర్ నగర్‌లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా గణనాధుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కు పిసిసి ప్రధాన కార్య దర్శి కట్ల రంగారావు, రాంపూడి రోశయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, చెరుకూరి కిరణ్, కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు వీరంశెట్టి సీతారాములు, అశోక్, రాజశేఖర్ నగర్ ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ వినాయక నవరాత్రులను ప్రజలు భక్తిశ్ర ద్ధలతో నిర్వహిస్తారని అన్నారు. తొమ్మిది రోజు పాటు గణనాధుడిని భక్తితో పూజించి, తమ కోరికలు నెరవేరాలని కోరుకుంటారని తెలి పారు. విఘ్నాలను తొలగించే గణనాధుడు ప్రజలందరినీ చల్లగా చూడా లని ప్రతిఒక్కరికీ మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి శ్రీను, సూర్యదేవర శ్రీధర్, విలాసాగరం నరేష్, హరి శ్రీనివాసరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, బొల్లేపల్లి శ్రీనివాసరావు, చెరుకూరి కిరణ్, పువ్వాళ్ల రాజా, అమరనేని కృష్ణ, వీరపనేని చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/మధిర:** నక్కలగరువు అంగన్‌వాడీ కేంద్రంలోని పోషణ మాసం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారంపై స్థానికులకు అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిల్లల ఆరోగ్యం ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవస రమని స్పష్టం చేశారు. అంగన్‌వాడీల ద్వారా ప్రభుత్వాలు అందిస్తున్న సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లులంతా అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్విని యోగం చేసుకుంటూ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సర్పంచ్ రామకృష్ణ సూచిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంపసాల రామకృష్ణ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, అంగన్‌వాడీ టీచర్ విజయకుమారి, ఉప సర్పంచ్ కుమారి, టీచర్ శ్రీనివాసరావు, ఆశా వెంకమ్మ, చిన్నారులు వారి తల్లులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తంలో ఈఎస్ఆర్ పెరిగితే నిర్లక్ష్యం వద్దు

**-శరీరంలో ఎక్కడో వాపు లేదా ఇన్‌ఫెక్షన్‌కు సంకేతం.. కారణం తెలుసుకోవడమే ముఖ్యం**

**ప్రజాపక్షం/ తల్లాడ :** రక్త పరీక్షల్లో తరచుగా కనిపించే ESR (Erythrocyte Sedimentation Rate) విలువ పెరగడం చాలా మందిలో ఆందోళనకు కార ణమవుతుంది. అయితే ఈఎస్ఆర్ అనేది ఒక నిర్దిష్ట వ్యాధిని నిర్ధారించే పరీక్ష కాదని శరీరంలో వాపు (inflammation), ఇన్‌ఫెక్షన్ లేదా ఇతర అనారోగ్య పరిస్థితి ఉన్నప్పుడు ఈఎస్ఆర్ పెరగవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందువల్ల ఈఎస్ఆర్ సంఖ్య పెరిగిందని మాత్రమే ఒక వ్యాధి ఉందని భావించ కూడదు.

### ఈఎస్ఆర్ అంటే ఏమిటి...?

రక్తంలోని ఎర్ర రక్తకణాలు ఒక గంటలో ఎంత వేగంగా కిందికి కూర్చుంటాయో కొలిచే పరీక్షే ఈఎస్ఆర్. శరీరంలో వాపు పెరిగినప్పుడు కొన్ని రక్త ప్రొటీన్ల మార్పుల కారణంగా ఈఎస్ఆర్ పెరగవచ్చని వైద్యులు చెబుతున్నారు. వయస్సు, లింగం, గర్భధారణ, రక్తహీనత వంటి పరిస్థితులు కూడా ఈఎస్ఆర్ పై ప్రభావం చూపుతాయి.

### ఈఎస్ఆర్ పెరిగితే ఏ వ్యాధులు ఉండొచ్చు...?

ఈఎస్ఆర్ పెరగడానికి అనేక కారణాలు ఉండవచ్చు. ఉదాహరణకు బ్యాక్టీ రియా లేదా ఇతర ఇన్‌ఫెక్షన్లు క్షయవ్యాధి (టిబి), రుమాటాయిడ్, ఆర్థరైటిస్ వంటి ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఇతర కీళ్ల వాపు వ్యాధులు, కొన్ని కిడ్నీ వ్యాధులు, రక్తహీనత, కొన్ని క్యాన్సర్లు దీర్ఘకాలిక శరీర వాపు. అయితే ఈఎస్ఆర్ పెరిగినంత మాత్రాన క్యాన్సర్, టిబి లేదా మరే ఒక్క వ్యాధి ఉందని నిర్ధారించలే మని నిపుణులు అంటున్నారు.

### ఈఎస్ఆర్ పెరిగితే కనిపించే లక్షణాలు ...?

ఈఎస్ఆర్ పెరగడానికి ప్రత్యేకమైన లక్షణాలు సాధారణంగా ఉండవు. ఈఎస్ ఆర్ పెరగడానికి కారణమైన వ్యాధిని బట్టి లక్షణాలు కనిపిస్తాయని వైద్యులు




చెబుతున్నారు. ఉదాహరణకు జ్వరం లేదా తరచూ జ్వరం రావడం, నీరసం, అలసట, బరువు తగ్గడం, కీళ్ల నొప్పులు, వాపు కండరాల నొప్పులు, ఆకలి తగ్గడం, దీర్ఘకాలిక దగ్గు, రాత్రిపూట చెమటలు శరీరంలోని ఏదైనా భాగంలో నిరంతర నొప్పి ఇలాంటి లక్షణాలు ఉంటే వైద్యుడిని సంప్రదించి కారణాన్ని తెలుసుకోవాలన్నారు.

### ఈఎస్ఆర్ పెరగడం వల్ల నష్టాలేమిటి...?

ఈఎస్ఆర్ పెరగడం స్వయంగా శరీరానికి నష్టం కలిగించే వ్యాధి కాదని అది శరీరంలో జరుగుతున్న మరో ప్రక్రియకు ఒక సూచిక మాత్రమేనని వైద్యులు చెబుతున్నారు. కాబట్టి ఈఎస్ఆర్‌ను తగ్గించడం కంటే దాని వెనుక ఉన్న కార ణాన్ని గుర్తించి చికిత్స చేయడం ముఖ్యం.

### ఈఎస్ఆర్ తగ్గించడానికి ఏం చేయాలి..?

ఈఎస్ఆర్‌కు ప్రత్యేకంగా ఒక మాత్ర లేదా ఇంటి చిట్కా ఉండదు. కారణాన్ని బట్టి వైద్యుడు చికిత్స నిర్ణయిస్తారు. ఇన్‌ఫెక్షన్ ఉంటే తగిన వైద్య చికిత్స తీసుకో వాలి. ఆటోఇమ్యూన్ లేదా కీళ్ల వ్యాధులు ఉంటే నిపుణుల సూచనలు పాటిం చాలి. రక్తహీనత ఉంటే దానికి కారణాన్ని గుర్తించి చికిత్స చేయాలి. పోషకా హారం తీసుకోవాలి. తగినంత నీరు తాగాలి. పొగతాగడం, మద్యం వంటి ఆరో గ్యానికి హానీకరమైన అలవాట్లను నివారించాలి. వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయాలి. స్వయంగా యాంటీబయాటిక్స్ లేదా స్టెరాయిడ్స్ వాడకూడదని నిపుణులు చెబుతున్నారు.

### ఈఎస్ఆర్ ఒక్కటే ఆధారం కాదు :

ఈఎస్ఆర్ ఫలితాన్ని వయస్సు, లింగం, ఇతర రక్త పరీక్షలు, లక్షణాలు, వైద్య చరిత్రతో కలిపి పరిశీలించాలి. అవసరాన్ని బట్టి సిఆర్‌పి, సిబిసి, మూత్ర పరీ క్షలు, ఇమేజింగ్ లేదా ఇతర పరీక్షలు వైద్యుడు సూచించవచ్చని అన్నారు.

### ఎప్పుడు అప్రమత్తం కావాలి...?

దీర్ఘకాలిక జ్వరం, కారణం తెలియని బరువు తగ్గడం, నిరంతర దగ్గు, తీవ్రమైన కీళ్ల నొప్పులు, రాత్రిపూట అధిక చెమటలు లేదా ఇతర అసాధారణ లక్షణాలతో పాటు ఈఎస్ఆర్ అధికంగా ఉంటే వైద్య పరీక్ష అవసరం. ముఖ్యంగా ఈఎస్ఆర్ విలువ ఎంత పెరిగిందో చూసి స్వయంగా వ్యాధి నిర్ధారణ చేసుకోవడం ప్రమా దకరం. ఈఎస్ఆర్ పెరగడం ఒక హెచ్చరిక సంకేతం మాత్రమే. సంఖ్యను తగ్గిం చడం లక్ష్యం కాకుండా ఆ పెరుగుదలకు కారణమైన ఆరోగ్య సమస్యను గుర్తించి సరైన చికిత్స పొందడమే ప్రధాన మార్గమని వైద్యులు సూచించారు.